# 13

## సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017

### ప్రథమ భాష - తెలుగు

### పార్ట్ - ఎ & బి

**తరగతి : 8** (మార్కులు : 80) **సమయం : 2.45 గం॥**

విద్యార్థులకు సూచనలు :-

1. విభాగం ఎ, బి రెండూ ఒకేసారి ఇవ్వబడతాయి. విద్యార్థులు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥లు సమయం ఇవ్వాలి.
2. విద్యార్థి విభాగం - ఎకి సంబంధించిన జవాబులు నిర్దేశించిన సమాధాన పత్రంలో వ్రాయాలి.
3. విభాగం - బికి సంబంధించిన జవాబులు అదే సమాధాన పత్రంలోనే రాసి, విభాగం - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

**మార్కులు : 60** **పార్టు - ఎ**

I. అవగాహన - ప్రతిస్పందన :- (24 మార్కులు)

ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పూరించి, భావాన్ని రాయండి. **8 x 1 = 8**

1. ఊరూరం జనులెల్ల ..............................................

..............................................................

..............................................................

.............................................................. శ్రీకాళహస్తీశ్వరా !

(లేదా)

ఆయతపక్ష తుండహతి ..............................................

..............................................................

..............................................................

.............................................................. దీని బయోరుహాననా !

ఈ క్రింది అపరిచిత గద్యం చదివి, నాలుగు ప్రశ్నలు తయారుచేయండి. **4 x 1 = 4**

దృష్టి, వినికిడి, వాసనలను పసిగట్టే విషయంలో జంతువులు మానవునికన్నా ఎంతో ముందున్నాయి. గబ్బిలాల వినికిడిశక్తి మనకెంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. గాలిలోకి విసిరిన వస్తువులలో పురుగో, బంతో, కర్రో సులువుగా చీకట్లో గుర్తించే శక్తి గబ్బిలానికుంది. ఒకే

**[ Turn Over...**

www.tlm4all.com

పరిమాణంలో ఉన్న ఆకుల, పురుగులవంటి వాటిని ఆకారాలను బట్టి గుర్తించగలదు. ప్రతిధ్వనులను సెకండ్‌కన్నా తక్కువ కాలంలో విశ్లేషించగలదు. తిమింగలాలు, డాల్ఫిన్‌లకు ఉన్న ఇకోలొకేషన్ శక్తి, విశ్లేషణ శక్తి గబ్బిలాల కన్నా ఎక్కువ. ప్రకృతి వైపరీత్యాలను ముందే పసిగట్టి గల అద్భుత ప్రాణులు ఈ విశ్వంలో ఎన్నో ఉన్నాయి. సమాచార రంగంలో మనకన్నా జంతువులే ముందున్నాయి. భూకంపాలను ముందే పసిగట్టేవని పూర్వీకులు చెబుతున్నారు.

ప్రశ్నలు :-

2. ప్రతిధ్వనులను అతి తక్కువ కాలంలో విశ్లేషించేదేది?
3. ఏ రంగంలో జంతువులు మనకంటే ముందున్నాయి?
4. తిమింగలాలకు, డాల్ఫిన్‌లకు ఏ శక్తి ఎక్కువ వుంది?
5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారుచేయండి.

**ఈ క్రింది అపరిచిత గద్యం చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 4 x 1 = 4**

పరభాషల ద్వారాకాక మాతృభాష ద్వారా విద్యాబోధన చేయుటయే సహజమైన పద్ధతియని వాదించి వంగభాషలో బాలురకు ఉపయుక్తమగు వాచకములను, శాస్త్రగ్రంథములను రచించిన విద్యావేత్త ఈశ్వరచంద్రుడు. అతనివలె ఒకవైపు సంఘసంస్కరణ చేయుచూ, మరొకవైపు భాషాసేవ చేసిన మహనీయుడు మన వీరేశలింగం పంతులు. పంతులుగారికి దక్షిణదేశ విద్యాసాగరుడను బిరుదు కలదు. విద్యాసాగరుడును, పంతులుగారును పరస్పరము ఉత్తరముల వ్రాసుకొనుచుండెడివారు. ఈశ్వరచంద్రుని వలన వంగదేశమును, పంతులుగారివలన తెలుగుదేశమును వాసిగాంచినవి.

ప్రశ్నలు :-

6. విద్యాబోధన చేయుటకు సహజమైన పద్ధతి ఏది ?
7. ఈశ్వరచంద్రుడు ఏ భాషలో వాచకములు రాసెను ?
8. వీరేశలింగం పంతులుగారు ఏ ఏ కార్యక్రమాలను చేపట్టి మహనీయుడయ్యారు?
9. పైపేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**[ Contd...3**

www.tirupatiall.com

కింది ఎరిచిత పద్యం చదవండి. ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి. 4 x 1 = 4

పొలాలనన్నీ
హలాలదున్నీ
ఇలాతలంలో హేమం పిండగ
జగానికంతా సౌఖ్యం నిండగ
విరామమెరుగక పరిశ్రమించే
బలం ధరిత్రికి బలికావించే
కర్షక వీరుల కాయం నిండా
కాలువ కట్టే ఘర్మ జలానికి
ఘర్మజలానికి
ధర్మజలానికి
ఘర్మజలానికి ఖరీదులేదోయ్

ప్రశ్నలు :-

10. పొలాలు వేటితో దున్నుతారు?
11. తమ బలాన్ని ధరిత్రికి బలికావించేది ఎవరు?
12. దేనికి ఖరీదు కట్టలేమని కవి అన్నాడు?
13. పై గేయం ఆధారంగా ప్రశ్న తయారుచేయండి.

కింది అపరిచిత పద్యం చదవండి. ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి. 4 x 1 = 4

రాజు చేతి కత్తి రక్తంబు వర్షించు
సుకవి చేతి కలము సుధలు గురియు
అతడేల గలుగు యావత్ప్రపంచము
నీతడేల గలుగు ఇహము పరము.

ప్రశ్నలు :-

14. రక్తాన్ని కురిపించునదేది ?
15. యావత్ప్రపంచాన్ని పాలించగలిగేదెవరు ?
16. ఇహమును, పరమును పాలించగలవాడెవడు ?
17. పై పద్యం ఆధారంగా ప్రశ్న తయారుచేయండి.

[ Turn Over...

www.tlm4all.com

II. వ్యక్తీకరణ - సృజనాత్మకత :- (36 మార్కులు)

ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 2 x 2 = 4

18. అజంతా చిత్రాలు పాఠ్యభాగ రచయిత గురించి వ్రాయుము.

19. ఎలాంటి చదువు వ్యర్థమని కవి ఉద్దేశ్యం?

కింది వానిలో ప్రతి భాగంలో కనీసం ఒక ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో సమాధానం రాయండి. 4 x 8 = 32

20. సత్యసంధుడు, వివేక సంపన్నుడైన హరిశ్చంద్రుని గుణగణాలు రాయండి.

(లేదా)

సి.నా.రె. తన గజల్‌లో తల్లి గొప్పదనాన్ని గురించి ఏమని చెప్పాడు?

21. సాధారణ దృష్టి, శాస్త్ర దృష్టి రెండూ ఒకటేనా? కాదా? ఎందుకో వివరించండి?

(లేదా)

కుటుంబ వ్యవస్థ బాగా కొనసాగాలంటే మనం ఏమి చేయాలి?

22. పెద్దాపురం ప్రభువు ఎవరు ? ఆయన గురించి రాయండి.

(లేదా)

"మధుపర్కాలు" పాఠంలో నీ అల్లుడుగారి పాత్ర ద్వారా ఎలాంటి ఆదర్శాన్ని గ్రహించారు ?

23. మీ పాఠశాలలో పిల్లలకు 'పద్యాల తోరణం' అనే పోటీ పెట్టారు. ఈ పోటీలో పిల్లలందరూ పాల్గొనడానికి ప్రకటన రాయండి. ప్రకటన నిర్వహించే తేదీ, స్థలం, సమయం మొదలగున్నవి ఉండేలా రాయండి.

(లేదా)

సూర్యోదయం కాగానే పక్షుల కిలకిలా రావాలు అప్పుడే విరిసిన పూవుల సువాసనలు, సూర్యుని అరుణకాంతులతో ప్రకృతి అందంగా ఉంటుందికదా! అలాగే మీకు నచ్చిన ప్రకృతి దృశ్యాన్ని వర్ణనాత్మకంగా రాయండి.

www.tlm4all.com

Regd. No. : | 13-A | Marks :

# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు

## పార్ట్ - బి

తరగతి : 8 (మార్కులు : 20)

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ........................................ క్రమ సంఖ్య : ....................

విద్యార్థులకు సూచనలు :-

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగు సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి.
2. విభాగం - బి కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్న పత్రంనందే రాసి, విభాగం - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

## పార్టు - బి

III. భాషాంశాలు :- (20 మార్కులు) 20 x 1 = 20

ఈ క్రింది వాక్యాలలో గీత గీసిన పదాలకు తగిన జవాబు గుర్తించండి.

24. శరీరంలో <u>శిరస్సు</u> ప్రధానమైనది. (అర్థం గుర్తించుము) ( )

ఎ) తల బి) నాలుక సి) కళ్ళు డి) చరణం

25. ఆయన విజ్ఞానానికి <u>నిధి</u>. (అర్థం గుర్తించుము) ( )

ఎ) కొలను బి) కోవెల సి) నిలయం డి) ఉదకం

26. విద్యార్థులు ఎల్లప్పుడు <u>సత్యం</u> పలకాలి. ఆ <u>యదార్థమే</u> వారిని తీర్చిదిద్దుతుంది. (సమానార్థక పదాన్ని గుర్తించుము.) ( )

ఎ) న్యాయం బి) నిజం సి) సమానత్వం డి) అనృతం

27. సముద్రంలో <u>కెరటం</u> భయానకంగా ఉంటుంది. (సమానార్థక పదాలు గుర్తించుము.) ( )

ఎ) వర్చస్సు - మేధస్సు బి) అల - గోల
సి) తరంగం - అల డి) సరస్సు - శిరస్సు

[ Turn Over...

www.manabadi.com

28. చట్టమును అందరూ గౌరవించాలి. (వికృతి పదం గుర్తించండి.) ( )

ఎ) శాస్త్రం బి) శాసనం సి) విధి డి) శాస్త్రి

29. అడవికి రారాజు సింగం. (వికృతి పదం గుర్తించండి.) ( )

ఎ) సిగం బి) చిరుత సి) సింహం డి) సీమ

30. దేవతలు సుధను త్రాగారు. ఆవు సుధ పిల్లకు శ్రేష్ఠం. (నానార్థాలు గుర్తించండి.) ( )

ఎ) నీరు, నాలుక బి) వారి, జలం

సి) క్షీరం, సున్నం డి) అమృతం, పాలు

31. చంద్రుడు కువలయానందకరుడు. నృపతి ధరణికి అధిపతి. (నానార్థపదాన్ని గుర్తించండి.) ( )

ఎ) రాజు బి) శుక్రుడు సి) అంబుధి డి) వాచస్పతి

32. సమస్త ప్రాణులయందు సమభావన కలవాడు. (వ్యుత్పత్తిపదాన్ని గుర్తించండి) ( )

ఎ) పగతుడు బి) కృతజ్ఞుడు

సి) మిత్రుడు డి) వైరి

33. అయ్యయ్యో మదన్ ఇంట్లో దొంగలు పడ్డారు. (సంధిని గుర్తించండి.) ( )

ఎ) అకారసంధి బి) ఆమ్రేడితసంధి

సి) యడాగమసంధి డి) ఇకారసంధి

34. అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణములైన అచ్చులు పరమైతే వాని దీర్ఘములు ఏకాదేశమగును. (ఇది ఏ సంధిసూత్రము) ( )

ఎ) సవర్ణదీర్ఘసంధి బి) గుణసంధి

సి) యణాదేశసంధి డి) వృద్ధిసంధి

35. దొంగభయం చేత ఆభరణాలు లాకర్‌లో పెట్టాము. (విగ్రహవాక్యం గుర్తించండి.) ( )

ఎ) దొంగ యందు భయం బి) దొంగచేత భయం

సి) దొంగ వలన భయం డి) దొంగకు భయం

36. చిలకమర్తికి దేశభక్త మెండు. (సమాసాన్ని గుర్తించండి) ( )

ఎ) సప్తమీ తత్పురుషం బి) విశేషణ పూర్వపద కర్మధారయం

సి) ద్వితీయా తత్పురుషం డి) చతుర్థీ తత్పురుషం



www.tlm4all.com

37. మా అన్న చేసే వంట నలభీమపాకం వలే రుచిగా ఉంటుంది. (అలంకారాన్ని గుర్తించండి) ( )

ఎ) ఉపమాలంకారం బి) ఉత్ప్రేక్షాలంకారం
సి) రూపకాలంకారం డి) శ్లేషాలంకారం

38. ప్రజలు శాంతిని కోరుతున్నారు. (ఈ కర్తరీ వాక్యానికి సరైన కర్మణి వాక్యాన్ని గుర్తించండి.) ( )

ఎ) ప్రజల కోసం శాంతిని కోరుతున్నారు
బి) శాంతి ప్రజలకు అవసరమని కోరుతున్నారు
సి) ప్రజలు శాంతిని కోరుకోవడం లేదు.
డి) శాంతి ప్రజల చేత కోరబడుచున్నది.

39. రమ అందమైనది. రమ తెలివైనది. (ఈ సామాన్య వాక్యాలకు సరైన సంయుక్త వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) రమ తెలివైనది కావడంతో అందమైనది
బి) రమ అందమైనది, తెలివైనది.
సి) రమ తెలివైనది మరియు అందమైనది కాదు.
డి) రమ అందమైనది కావడంతో తెలివైనది.

40. పుష్ప అన్నం తిని, నిద్రపోయింది. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )

ఎ) క్త్వార్థం బి) శత్రర్థకం సి) చేదర్థకం డి) సంశ్లిష్ట

41. శత్రర్థం ఏకాలపు అసమాపక క్రియ. ( )

ఎ) వర్తమానకాలం బి) భూతకాలం
సి) భవిష్యత్‌కాలం డి) తద్ధర్మకాలం

ఈ క్రింది పదాలతో సొంతవాక్య ప్రయోగం చేయండి.

42. హక్కులు - బాధ్యతలు : ______________________________

______________________________

43. పెనుభూతం : ______________________________

______________________________

www.tm4all.com